

బర్కత్‌పురలోని తుల్జాభవన్‌లో జీవదయ సంస్థ ఆధ్వర్యంలో అన్నాకుట్ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, కోశాధికారి సూర్యప్రకాష్‌సింగ్, కృష్ణకుమార్ పాల్గొన్నారు. - బర్కత్‌పుర, ఆంధ్రజ్యోతి



వామన ఆశ్రమ స్వామిజీకి స్వాగతం పలుకుతున్న రమేష్‌రాం, వైశ్య సంఘం నేతలు

హిందూ ధర్మాన్ని ముందుకు తీసుకెళ్తున్న మఠాధిపతులు

కవాడిగూడ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మఠాధిపతులే హిందూ ధర్మాన్ని దేశవ్యాప్తంగా ముందుకు తీసుకెళ్తూ హిందూ ధర్మాన్ని, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తున్నారని ముషీరాబాద్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ ఎం రమేష్‌రాం అన్నారు. నగరానికి వచ్చిన వామన ఆశ్రమ స్వామీజీ కాశీహల్దీపూర్ మఠం స్వామిజీకి ఆయన ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రమేష్‌రాం మాట్లాడుతూ, మఠ, పీఠాధిపతుల ఆధ్వర్యంలో జరిగే హోమాలు, యజ్ఞాల వల్లనే దేశంలో నేరప్రవృత్తి తగ్గి శాంతి వెల్లువిరిస్తోందన్నారు. కార్యక్రమంలో వైశ్య సంఘం నేతలు గంప మల్లేషం, గంప శ్రీనివాస్, చల్లా శివకుమార్, బుక్క రమేష్, నాగభూషణం, గౌరయ్య, స్వప్న, సౌమ్య అఖిల ఉమాదేవి పాల్గొన్నారు.

భవానీ శంకర ఆలయంలో రుద్రాభిషేకం



దీపాలు వెలిగించి పూజలు చేస్తున్న భక్తులు

ముషీరాబాద్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్ డివిజన్ దేవుని తోటలో గల ప్రసిద్ధిగాంచిన భవానీ శంకర దేవాలయంలో కార్తిక మాసం రెండవసోమవారాన్ని పురస్కరించుకొని స్వామివారికి రుద్రాభిషేకం, బిల్వార్చన, దీపారాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ ఈవో జ్యోతి, ఆలయ అర్చకులు విజయ్‌కుమార్, ఆలయ సిబ్బంది సురేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

15న హైపెక్స్-24 ఎగ్జిబిషన్ ప్రారంభం

నల్లకుంట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఫిలాటెలిక్ అండ్ హాబీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి 17తేదీ వరకూ మూడు రోజుల పాటు నగరంలోని రెడ్‌హిల్స్‌లోని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఎఫ్‌టీసీసీఐ)లో హైపెక్స్-24 ఎగ్జిబిషన్ (తపాలా స్టాంపులు, నాణేలు, పేపర్ కరెన్సీ పురాతన వస్తువులు) ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు సొసైటీ కార్యదర్శి సారి శ్రీనివాసరాజు వెల్లడించారు. సోమవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన హైపెక్స్-24 ఎగ్జిబిషన్ కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఎగ్జిబిషన్ ముగింపు కార్యక్రమానికి డి.రాజారెడ్డి, వైప్రసాద్‌లు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో సొసైటీ ప్రతినిధులు నిధి వికాస్ లఖోటియా, ఎస్.శ్రీకాంత్, బద్దం సంతోష్‌రెడ్డి, మణికిరణ్, డి.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'మాజీ ఎమ్మెల్యేల స్మారక భవనాన్ని నిర్మించాలి'

బర్కత్‌పుర, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యేలు కోమిరెడ్డి రాములు, కోమిరెడ్డి జ్యోతిల స్మారక భవనాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలని హైకోర్టు సీనియర్ న్యాయవాది కాసుల వినోద్ విజ్ఞప్తి చేశారు. ప్రజాప్రతినిధిగా భార్యాభర్తలు రాష్ట్రానికి ఎంతో సేవలందించారని, వారి జీవితం నేటి యువ రాజకీయ నాయకులు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. సోమవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈనెల 8న బెంగళూరులో చనిపోయిన మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి జ్యోతికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, మున్నూరుకాపు నేతలు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారంపై డీసీపీకి ఫిర్యాదు

నల్లకుంట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)పై, అదే విధంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యపై తప్పుడు ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పెట్టిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యతో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, పిల్లి రాంచందర్, బండి విజయ్‌కుమార్, గుడిగ రఘు, రాజశేఖర్, కోశాధికారి ఆర్.వెంకటేశ్వర్లు తదితరులు హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ కవితను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై పనిచేస్తున్న తమ సంఘం అధ్యక్షుడు మామిడి సోమయ్యపై కొందరు వ్యక్తులు లేనిపోని ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. డీసీపీని కలిసిన వారిలో ఎస్.కె. సలీమా, తన్నీరు శ్రీనివాస్, ఈ.చంద్రశేఖర్, జగదీష్, కె.పాండురంగారావు, పద్మనాభరావు, కంతేటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం తొలగింపు



విద్యుత్ స్తంభం తొలగింపు పనులను పరిశీలిస్తున్న శ్రీధర్‌రెడ్డి

ముషీరాబాద్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ డివిజన్ పార్సిగుట్ట రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని విద్యుత్ శాఖ అధికారులు సోమవారం తొలగించారు. ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని తొలగించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ ఏడీఈ కమల్‌కుమార్ ఎమ్మెల్యే ఆదేశాలకు స్పందించి రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించారు. ఎట్టకేలకు విద్యుత్ స్తంభం తొలగించడం వల్ల పెను ప్రమాదం తప్పిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాస్కర్, శశి, ఉదయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

మృతదేహం స్వాధీనం

బర్కత్‌పుర, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని మృతి చెంది కుళ్లిపోయిన స్థితిలో ఉన్న ఓ మృతదేహాన్ని రైల్వేపోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ చిన్నయ్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. బుద్వేల్ బాపురెడ్డినగర్‌కు చెందిన గోపాల్ కుమారుడు డి.మహేందర్(40) కూలీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయిదు రోజుల క్రితం ఇంట్లో గొడవ పెట్టుకుని వెళ్లిపోయాడు. బుద్వేల్ - శివరాంపల్లి రైల్వేస్టేషన్ల నడుమ మూడు రోజుల క్రితం పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో ఎగిరి పట్టాల పక్కన మురికికాలువలో పడిపోయాడు. మృతదేహం కుళ్లిపోయి ఉంది. స్థానికులు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకుని మహేందర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియా మార్చురీకి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ పేర్కొన్నారు.

'మాలబస్తీలో కనీస సదుపాయాలు కల్పించాలి'

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లోని గాంధీనగర్ మాలబస్తీలో కనీస సదుపాయాలు కల్పించాలని కోరుతూ స్థానిక బస్తీసంఘం ప్రతినిధులు డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీలో సీసీ రోడ్డు నూతనంగా ఏర్పాటు చేయాలని, సీవరేజీ పైప్‌లైన్ ఆధునీకరించాలని, విద్యుత్ పోల్స్ కొత్తగా ఏర్పాటు చేయాలని, బస్తీలోని కమ్యూనిటీహాల్ మరమ్మతు చేయాలని, బస్తీపరిధిలోనికి వచ్చే నల్లపోచమ్మ దేవాలయం వెనుకప్రాంతంలో పవర్‌బోర్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్‌ను కోరుతూ వినతిపత్రం సమర్పించామని తెలిపారు.

ముషీరా'బ్యాడ్' రోడ్లు

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు





గాంధీనగర్ డివిజన్‌లోని చిక్కడపల్లి త్యాగరాయగానసభ నుంచి వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే దారిలో దెబ్బతిన్న రహదారులు



అధ్వానంగా ఉన్న అడిక్‌మెట్ డివిజన్‌లోని లక్ష్మమ్మ పార్కుకు వెళ్లే రోడ్డు

మాతృభాష రానివాడు మేధావి కాలేడు

మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు



సుద్దాల అశోక్‌తేజకు స్వర్ణకంకణం బహూకరిస్తున్న మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు తదితరులు

చిక్కడపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాషకు సినారె వంటి వారితో పాటు నేడు సుద్దాల అశోక్‌తేజ తరం వారు పట్టం కడుతున్నారని మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు అన్నారు. మాతృభాష రానివాడు మేధావి కాలేడని ఆయన అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయినా భాష పరిరక్షణకు ఒకే మడికట్టులో కలవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. వంశీ ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సినారె ఆళ్ల స్వర్ణకంకణం గీత రచయిత సుద్దాల అశోక్‌తేజకు బహూకరణ కార్యక్రమ సభ సోమవారం రాత్రి త్యాగరాయగాన సభలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసాగర్‌రావు పాల్గొని సంస్థ పక్షాన స్వర్ణ కంకణం అశోక్‌తేజకు ప్రదానం చేసి మాట్లాడారు. సుద్దాల అశోక్‌తేజకు అడవితల్లి దీవెన ఉందని కొమరం భీమ్ సినిమాలో అశోక్‌తేజ రాసిన పాట గొప్ప స్ఫూర్తినిస్తుందని అన్నారు. సినారె స్మరణలో కరీంనగర్ జిల్లాలో గ్రంథాలయం ఏర్పాటు చేసే పని జరుగుతుందని వివరించారు. నేటి తరానికి శతక పద్యాలు నేర్పాలని కోరారు. అధ్యక్షత వహించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డా.కేవీ రమణాచారి మాట్లాడుతూ చెట్టుపై అశోక్‌తేజ రాసిన అమ్మనురా నన్ను అమ్మకురా కొడుకువురా నన్ను కొట్టకురా ప్రబోధ గీతంతో మొలక నుంచి మొక్కగా ఎదిగి గీత కర్తగా మహా వృక్షంగా జాతీయ అవార్డు స్థాయికి ఎదిగారని అన్నారు. ఆకలి అన్నం విలువ తెలిసిన మనస్సున్న గేయకవి, రచయిత అశోక్‌తేజ అని ప్రశంసించారు. అక్షరసం పన్నుడు అక్షయ సంస్కారవంతుడు సినారె అన్నారు. స్వాగతం పలుకుతూ పురస్కార ప్రదాత డా.ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వికసించిన విరబూసిన పారిజాతం సినారె అన్నారు. నా రణం మరణంపై అని ప్రకటించిన ధీర కవి ఆయన అన్నారు. కళాకారులు, కవులు వారి ప్రతిభతో ఎప్పటికీ నిలిచి ఉంటారన్నారు. శ్రీశ్రీ, వేటూరి తర్వాత జాతీయ స్థాయి పురస్కారం అందుకున్న గొప్పకవి అశోక్‌తేజ అన్నారు. ప్రముఖ దర్శకులు కోదండరామిరెడ్డి, బి.గోపాల్ తదితరుల పాల్గొనగా వంశీ రామరాజు కార్యక్రమం నిర్వహించారు. డా. తెన్నేటి సుధాదేవి ప్రశంసాపత్రం చదివారు. ముందుగా శారద ఆకునూరి (అమెరికా) పర్యవేక్షణలో వినోద్‌బాబు, మిత్రా, రమణ జమున నటించిన సినిమాలలో పాటలు మధురంగా ఆలపించారు.



మాట్లాడుతున్న సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవనాయక్

'ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను మూసీ సుందరీకరణకు ఉపయోగించొద్దు'

రాంనగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మూసీ సుందరీకరణ కోసం ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను వినియోగించొద్దని సేవాలాల్ సేన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవనాయక్ హెచ్చరించారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మూసీ సుందరీకరణకు మళ్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ సబ్ ప్లాన్ నిధులను ఎస్టీల అభివృద్ధి, సంక్షేమానికి మాత్రమే వినియోగించాలని డిమాండ్ చేశారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొడంగల్‌లో ఏర్పాటు చేసే ఫార్మా సిటీ కోసం 5 తండాలకు చెందిన 3 వేల ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం దౌర్జన్యంగా స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. సేవాలాల్ సేనకు సంబంధించిన రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమిటీల వారికి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో లంబాడీల మత గురువు రమేష్, గిరిజ మహదేవ్, సంఘం రాష్ట్ర కన్వీనర్ సైదానాయక్, నాయకులు కొత్వాల్ నాయక్, కల్యాణ్‌నాయక్, కిషన్‌నాయక్, హుస్సేన్‌నాయక్, హరినాయక్, అజయ్‌నాయక్, స్వరాజ్ నాయక్ పాల్గొన్నారు.

బైక్‌పై వెళ్తున్న మహిళ బ్యాగ్ స్నాచింగ్

కాచిగూడలో 7వ తేదీ అర్ధరాత్రి ఘటన.. ఆలస్యంగా వెలుగులోకి..

బర్కత్‌పుర, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పాతబస్తీలోని బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న మహిళ చేతిలోని బ్యాగును దొంగలు లాక్కొని పారిపోయారు. కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వారాసిగూడకు చెందిన మీనా, సీతల్ ఇద్దరు పాతబస్తీలో బంధువుల ఇంటికి శుభకార్యానికి ఈ నెల 7న వెళ్లారు. తిరుగు ప్రయాణంలో బైక్‌పైపై అర్ధరాత్రి వస్తుండగా నింబోలి అడ్డ వద్ద ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు దొంగలు సీతల్ చేతిలో ఉన్న బ్యాగును లాగారు. ఈ సంఘటనలో బండి అదుపుతప్పి ఇద్దరూ కింద పడిపోయారు. ఇదే అదునుగా భావించిన ఇద్దరు దొంగలు సీతల్ చేతిలోని బ్యాగు లాక్కొని పారిపోయారు. బ్యాగులో పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, నగదు ఉన్నాయని బాధితులు పోలీసులకు తెలిపారు. మీనా, శీతల్ వారిచ్చిన ఫిర్యాదు మేరకు కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది. ఎంత బంగారము, ఎంత నగదు పోయింది తెలియాల్సి ఉంది. ఈ సంఘటనను కాచిగూడ పోలీసులు గోప్యంగా ఉంచటం గమనార్హం

చంద్ర పుల్లారెడ్డి ఆశయాలను కొనసాగించాలి



సభలో మాట్లాడుతున్న ప్రొ.ఆరుట్ల జానకిరెడ్డి, ప్రొ.ఉపేందర్ తదితరులు

రాంనగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): గోదావరి లోయ రైతాంగ ప్రతిఘటన పోరాట నిర్మాత చంద్ర పుల్లారెడ్డి ఆశయాలను కొనసాగించేందుకు వామపక్షాల పార్టీలన్నీ కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) రాంచంద్రన్ తెలంగాణ, ఏపీ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల ప్రొఫెసర్ ఆరుట్ల జానకిరెడ్డి, సీపీఐ (ఎంఎల్) రాంచంద్రన్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్లుట్ల ఉపేందర్, కూలీ సంఘం ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల అప్పలరాజు, సీపీయుఎస్ఐ (ఆర్ఎం) ఆర్గనైజింగ్ సెక్రటరీ చామకూర నర్సయ్య సీయుసీ కో-కన్వీనర్ అబ్దుల్‌కరీం, నాయకులు ఎల్లుట్ల మల్లేష్, పీవైఎల్ రాష్ట్ర కన్వీనర్ భానుప్రసాద్ తదితరులు మాట్లాడారు. గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాల వల్ల కార్మికులు, కర్షకులకు ఎంతో న్యాయం జరిగిందన్నారు. వర్గకుల నిర్మూలన కోసం ఆయన చేసిన పోరాటం కొనసాగించాలన్నారు. దోపిడీ, పీడన లేని సమాజం కోసం నిజమైన స్వేచ్ఛ స్వాతంత్ర్యం సిద్ధించాలనే లక్ష్యంతో ఎంతో మంది విప్లవ వీరులు అమరులయ్యారని వారి త్యాగాలను మరువలేమన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు మధు, మల్లేష్, సతీష్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్, అధికారులపై దాడి అమానుష చర్య

తెలంగాణ జిల్లా నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు

రాంనగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా అధికారులపై దాడి చేయడం అమానుష చర్య అని తెలంగాణ జిల్లా నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సంఘం కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్ మాట్లాడుతూ.. రైతులు, ప్రజలతో స్వయంగా మాట్లాడుదామని వచ్చిన కలెక్టర్‌పై విధి నిర్వహణలో ఉన్న అధికారులపై రాళ్ల దాడి చేయడం దారుణమైన చర్య అన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలరాజ్, ఓమేర్ ఖాన్, ముజీబ్, ఖాలేద్ అహ్మద్, సుజాత, గీత, శ్రీవైదిక్ శాస్త్రి, ఖురేషి, నరేష్, శ్రీనివాస్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

● దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ పతీక్‌జైన్, అధికారులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి.కోటేశ్వరరావు, మండల వెంకన్నలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



రాజాసాబ్ సినిమా షూటింగ్ సెట్‌లో సినిమా దర్శకుడు మారుతిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్, చందుపటేల్, నరేష్‌గౌడ్ తదితరులు - రాంనగర్, ఆంధ్రజ్యోతి

కేంద్ర పథకాలకు ఆకర్షితులై బీజేపీకి మద్దతు



డా. లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న రత్నసాయిచంద్

చిక్కడపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు బీజేపీకి మద్దతు తెలుపుతున్నారని ఎంపీ డా. కె. లక్ష్మణ్ అన్నారు. బీజేపీ జాతీయ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా డా.లక్ష్మణ్ నియమితులైన సందర్భంగా గాంధీనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు రత్నసాయిచంద్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు సోమవారం జవహర్‌నగర్‌లో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేసే అంశాన్ని ఎప్పుడో మర్చిపోయిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్ కుమార్, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, జి.శ్రీకాంత్, ఎం.ఉమేష్, పి.నర్సింగ్‌రావు, ఎం.శ్రీనివాస్‌రావు, జి.బాలకృష్ణ, వి.నవీన్‌కుమార్, దోనేటి సత్యం, ఆనంద్‌రావు, వైట్ రాజు, హనుమంతు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాంగ్ సైడ్ డ్రైవింగ్ ప్రమాదకరం

బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఇన్‌స్పెక్టర్ వి.రాంచందర్



ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఇన్‌స్పెక్టర్ రాంచందర్, వీరేశం తదితరులు

రాంనగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడపడం నేరం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ ప్రమాదకరం అని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఇన్‌స్పెక్టర్ వి.రాంచందర్ విద్యార్థులకు సూచించారు. నగర పోలీసు కమిషనర్ సీ.వీ.ఆనంద్, ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్‌ల ఆదేశాల మేరకు సోమవారం బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ కాలేజీ ఆవరణలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు - నివారణ చర్యలు అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. యువత ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుని తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్ వెహికల్ చట్టం ప్రకారం రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తే సెక్షన్ 119, 117, 184 ప్రకారం శిక్షార్హులని ఈ కేసు కింద ఆరు నెలల జైలుశిక్ష, లేదా వెయ్యి రూపాయల జరిమానా రెండు విధించొచ్చని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే మూడు నెలల జైలుశిక్ష ఉంటుందన్నారు. అందరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని, ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని తెలిపారు. డాక్టర్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ విష్ణుప్రియ, ప్రిన్సిపాల్ మట్ట శేఖర్, అడ్మిన్ కిరణ్, చిక్కడపల్లి ట్రాఫిక్ సీఐ వీరేశం, ఎస్ఐలు మధు, కమలాకర్, సిబ్బంది వేణుగోపాల్, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌నగర్‌లో ఇద్దరు చిన్నారులపై కుక్కల దాడి



కుక్కల దాడిలో గాయపడిన చిన్నారి

అంబర్‌పేట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఇంటి ముందు ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ఈ సంఘటన అంబర్‌పేటలో సోమవారం చోటు చేసుకుంది. అంబర్‌పేట డివిజన్ న్యూఅంబేడ్కర్‌నగర్‌లో సోమవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో అక్కడే నివాసం ఉంటున్న భాస్కర్, దివ్యరాణిల కూతుర్లు నాలుగేళ్ల శ్రియ, రెండు సంవత్సరాల త్రిషలు ఇంటి ముందు ఆడుకుంటున్నారు. అదే సమయంలో రెండు వీధి కుక్కలు ఆ చిన్నారులపై దాడి చేసి గాయపరిచాయి. పిల్లలను వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అంబర్‌పేటలో పెరుగుతున్న వీధి కుక్కల దాడులపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

● కార్తీక పూజలు



ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని లక్ష్మీగణపతి దేవాలయంలో కార్తీకమాసం రెండో సోమవారం సందర్భంగా దీపాలు వెలిగిస్తున్న మహిళలు

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలు అభినందనీయం



ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ తదితరులు

కవాడిగూడ, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు చదువుతో పాటు దేశభక్తి, సంస్కృతి, సంప్రదాయాలపై శిక్షణ ఇస్తున్న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ సేవలు అభినందనీయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే గోపాల్ అన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభమై 75 సంవత్సరాలు అవుతుందని, సోమవారం కవాడిగూడ గగన్‌మహల్‌లోని కార్యాలయ ఆవరణలో జరిగిన ముగింపు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్, కవాడిగూడ కార్పొరేటర్ జి రచనశ్రీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా 75ఏళ్లుగా సంస్థలో సేవలు అందించిన వారికి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎమ్మెల్యే గోపాల్, కార్పొరేటర్ రచనశ్రీలు ప్రశంసాపత్రాలు, మొమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు సమాజానికి సేవలు అందించే మంచి డాక్టర్లుగా, నైపుణ్యం కలిగిన ఇంజనీర్లుగా తయారు అవుతారని పేర్కొన్నారు. చీఫ్ కమిషనర్ బుర్రా వెంకటేశం, గవర్నర్ జాయింట్ సెక్రటరీ భవాని శంకర్, ఎం.రాజ్‌గోపాల్, సిజె అరుణ్ కుమార్, జి.పరమేశ్వర్, డి.జాన్ సామ్యేల్, లక్ష్మీనారాయణ, బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్ యాదవ్, మాజీ అధ్యక్షుడు కరికెకిరణ్, ముచ్చకుర్తి ప్రభాకర్, స్కౌట్స్ అండ్ గైడ్స్ మాస్టర్లు, కెప్టెన్లు, స్కౌట్స్ గైడ్స్ పాల్గొన్నారు.



డాక్టర్ ఫణిభూషణ్ దంపతులను సత్కరిస్తున్న వివేకానంద సంస్థ ప్రతినిధులు

కాశీలో ఫణిభూషణ్ దంపతుల సేవలు అభినందనీయం

నల్లకుంట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): దశాబ్ద కాలంగా వారణాసి (కాశీ)లో స్థిరపడిన డాక్టర్ ఫణిభూషణ్ దంపతులు అక్కడికి వెళ్లే తెలుగువారి కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. వారణాసిలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని తెలుగు యాత్రికుల కోసం పదేళ్లుగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న వారణాసి కశ్యప సేవా సమితి ఎండీ డాక్టర్ ఫణిభూషణ్ దంపతులు సోమవారం నగరానికి రావడంతో వారిని నల్లకుంటలోని వివేకానంద కేంద్రానికి ఆహ్వానించి డాక్టర్ ఎం.వి.ఫణిభూషణ్ దంపతులకు శాలువాకప్పి ఘనంగా సన్మానించారు.